తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం

17 ఏప్రిల్ 2024

పేజీలు : 08


# ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ
- నామినేషన్ల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లను రామగుండం సీపీ ఎం శ్రీనివాస్, డి.సి.పిచేతన లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 16(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రతను పరిశీలించారు.అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉన్నామని, నామినేషన్ వేసే అభ్యర్థులను పూర్తి సౌకర్యాలతో రిసీవ్ చేసుకునేందుకు, నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా తీసుకునే విధంగా సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణ తర్వాత నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని అన్నారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా



ముగుస్తుందని, సజావుగా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరణ ప్రక్రియ జరిగే సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో, ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో, రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు.నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి, అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరు పాయింట్లు ఏర్పాటు చేశామని, ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.సి.పి.జి క్రిష్ణ, సి.ఐ. ఆర్ క్రిష్ణ, ఎస్ ఐ లక్ష్మన్ రావు తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడాలి

### పెద్దపల్లి అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**గోదావరిఖని, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**

వేసవి కాలం దృష్ట్యా రామగుండం నగరంలో నీటి కొరత ఏర్పడకుండా అవసరమైన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సిద్దంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగరంలో పర్యటించి శారదానగర్‌లోని నగర పాలక సంస్థ ఉపరితల జలాశయం, సింగరేణి సంస్థ ఫిల్టర్ బెడ్ సందర్శించారు.అనంతరం నగర పాలక సంస్థ, సింగరేణి సంస్థ అధికారులతో నగరంలో నీటి సరపరా స్థితిని సమీక్షించారు.ప్రస్తుతానికి నగరంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ వివరించారు. వేసవి తీవ్రత ఎక్కువవుతున్న కారణంగా రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడిన పక్షంలో ట్యాంకర్లతో సరఫరా చేయడానికి సిద్దంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.నగర పాలక సంస్థ ట్యాంకర్లకు కూడా సింగరేణి ఫిల్టర్ బెడ్ వద్ద నుండి నీళ్ళు ఇచ్చేందుకు సింగరేణి సంస్థ అధికారులు సంసిద్దత వ్యక్తం చేశారు.నీరు వృధాగా పోకుండా పైప్ లైన్ లీకేజీలన్నింటినీ అరికట్టాలని,అన్ని బోర్ బావులను మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్, సింగరేణి అధికారి యుగంధర్‌రెడ్డి ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు మే 15లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు

**పెద్దపల్లి(జనంసాక్షి) :** పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను మే 15లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారని,, పాఠశాల అభివృద్ధి పనుల గ్రౌండింగ్ పై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదన లో 25 శాతం నిధులు ముందస్తుగా అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరు, ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పని వేళలు మార్చండి : టీబీజీకేఎస్

**గోదావరిఖని, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**

పెరిగిన ఎండ తీవ్రత దృష్ట్యా సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో పని వేళలను మార్చాలని టీబీజీకేఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరిగి ప్రస్తుతం 44 డిగ్రీలకు చేరుకున్నదని, క్వారీ లో పనిచేసే కార్మికులకు సౌకర్యం ఉండేవిధంగా మధ్యాహ్న సమయంలో ఏసీ రెస్ట్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎండ నుండి ఉపశమనం కలిగే విధంగా రెండవ మజ్జిగ ప్యాకెట్ ను కార్మికులకు అందివ్వాలని




కోరారు.సింగరేణి కార్మికుల వ్యక్తిగత వివరాలను కంప్యూటరీకరన చేసిన అనంతరం కూడా మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్ పంపించేవారిని రిఫరల్ పేరుతో గుర్తింపు పత్రాలు కావాలని తిప్పుకోవడం తక్షణమే మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులు కోరిన కార్పొరేట్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం పంపించాలని సింగరేణి సిఎండికి విజ్ఞప్తి చేశారు. కార్పోరేట్ ఆసుపత్రి వైద్యులు సిఫారసు చేసిన మందులను మాత్రమే రోగులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కార్మిక హక్కులను సాధించడంలో గడిచిన రెండు దశాబ్దాలుగా విశేష కృషిచేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 24వ తేదీన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగే



జనరల్ బాడీ సమావేశంలో దాదాపు 500 మంది ప్రతినిధులు,11 డివిజన్ల నాయకత్వం హాజరవుతుందని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, వడ్డేపల్లి శంకర్, శేషగిరి, పోలాడి శ్రీనివాసరావు, అంజయ్య, సురేందర్, మల్లేష్, తిరుపతి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి,డి. శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సురేందర్, అభిషేక్, మహిపతి, అశోక్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా జి రిషి వర్ధన్, ఎం శ్రీహాన్, పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోవతో పడుతుందని, అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సంప్రదించాలని అన్నారు.



## పక్షవాత బాధితునికి నిత్యావసర సరుకుల పంపిణీ

**రామగుండం, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :** అంతర్గం మండలంలోని పొట్యాల గ్రామానికి చెందిన బరిగల మల్లయ్య దంపతులిద్దరూ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కత్తరమళ్ళ రాజేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్.నంది అవార్డు గ్రహీత కతర మల్ల రాజలింగయ్య మంగళవారం నిత్యావసర సరుకులు.50 కిలోల బియ్యం అందజేశారు. అయనతో పాటు 1984-85 పూర్వ విద్యార్థుల బృందం బాధితులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పుల సాంబయ్య. మాధవి. మంజుల. పద్మావతి. వనజ. శ్రీలత. వనజ రాణి. సత్యనారాయణ. దుర్గ ప్రసాద్పాల్గొన్నారు

## కొప్పుల ఈశ్వర్ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**రామగుండం, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయం కోసం. ప్రతి కార్యాకర్త కృషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలను కోరారు. రామగుండం కార్పొరేషన్ లోని డివిజన్ ల పర్యటనలో భాగంగా మంగళవారం. 1వ. డివిజన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనిలో పార్టీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి. ఎన్నికలలో వ్యవహారించాల్సిన తీరు. చేయాల్సిన ప్రచారం. ఓట్లను అభ్యర్థించే విధానం తదితర విషయాలపై దిశ నిరదేశం చేశారు. 1వ డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపెల్లి శ్రీనివాస్.కార్పొరేషన్ కో ఆర్డినేటర్ నారాయణ దాస్ మారుతి. నాయకులు ధర్మాజీ కృష్ణ. శివరాత్రి గంగాధర్. మాదిశెట్టి రవి. ఎండి అత్తరుదిన్.తదితరులు పాల్గొన్నారు

# మతిభ్రమించిన పుట్ట.. మాట్లాడి ఉన్న విలువ పోగొట్టుకోకు..

### హితవు పలికిన రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు



**రామగిరి, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :** అధికారం కోల్పోగానే ఇష్ట రీతిగా మాట్లాడి ఉన్న విలువలను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు ఏదేవ చేశారు గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జడ్పీ చైర్మన్ గా ఉన్న పుట్ట మధు ఉన్న సమయంలోనే అధిక లోడుతో నడిచిన ఇసుక లారీలతో ధంసమైన రహదారులను అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందుకే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో జరిగినట్లు చూపించి మాట్లాడడం చూస్తుంటే ఈ పుట్ట మధుకు నిజంగానే మతిభ్రమించిందేమో అని అనిపిస్తుంది.. రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, అధ్యక్షతన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు ఇసుక లారీల వల్ల జరిగిన కష్టాలపై, పోయిన ప్రాణాలపై, జరిగిన ప్రమాదాలపై, పెదవి విప్పని పుట్ట మధు.. కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వ లేక పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కనీస డిపాజిట్ ఓట్ల కొరకు ప్రజా నాయకుడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుపై అసత్యపు వాక్యాలు చెయ్యడం మానుకోవాలి. రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎప్పుడో రహదారి ధ్వంసం అయింది వాళ్ల పార్టీ నాయకులను కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం, కొరకొప్పుల తులసి రామ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, రామగిరి సోషల్ మీడియా ఇన్చార్జి సిద్ధ మురళీకృష్ణ, మెడగొని రాంచందర్ అడ్డూరి ప్రవీణ్ ఎడ్ల రమేష్ గండి పైడయ్య కల్వచర్ల యూత్ నాయకులు రేన్ల కృష్ణమూర్తి తాటి సతీష్ తాండ్ర ప్రవీణ్ కోసి ఫిట్ సెక్రటరీ రామిల్ల మనోహర్ మార్కొండ సంతోష్ కంద శంకరయ్య ఆరెల్లి మహేందర్ సిద్ధం రామనారాయణ గాజుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజమల్లు



రామగిరి, ఏప్రిల్ 16, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లికి చెందిన గొల్లపల్లి రాజమల్లును తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ సంఘ కార్యకలాపాలు నిర్వహించే ఆలోచనతోనే రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అనుచరుడైన రాజమల్లు సంఘ సమస్యల పరిష్కారంతోపాటు, పటిష్టత కోసం చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయి బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ, సహకారాలతో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ శాఖ అధికారులకు శిక్షణ



**పెద్దపల్లి,ఏప్రిల్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవపూర్ లోని మీటింగ్ హాల్ నందు మంగళవారం విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం ఆధ్వర్యంలో ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ స్టాఫ్ కు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి సిఎండి వరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ం మెయింటెనెన్స్ స్టాఫ్ చే భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రతి ఒక్కరం ఓటేద్దాం

### - పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య
### - మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు పాల్గొనాలి



**పెద్దపల్లి,ఏప్రిల్ 16(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి సహాయరిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలోలి స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోలి ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు.

## 26లోగా పుస్తక విక్రేతలు దరఖాస్తులు సమర్పించాలి : డిఈఓ డి.మాధవి

**పెద్దపల్లి, ఏప్రిల్ 16(జనంసాక్షి) :** జిల్లాలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అన్ని మీడియముల ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు ఏప్రిల్ 26 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యా సంచాలకుల ఆదేశాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని మీడియంలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు తమ దరఖాస్తుతో పాటు వెయ్యి రూపాయల డిడి జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దపల్లి పేరున తీసి ఏప్రిల్ 26లోగా సమర్పించి అనుమతి పొందాలని అన్నారు.
ఏప్రిల్ 26 లోగా పుస్తక విక్రేతలు దరఖాస్తులు సమర్పించాలి.

## రామగుండం రైతులకు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** రైతు బంధువులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులను, బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిని నేను కోరుతావున్న.. మీరు పండించిన పంట చేతికి వచ్చింది. బీఆర్ఎస్ నాయకులు నీళ్లు రాలేదని ఎన్ని మాయమాటలు చెప్పారు. చివర ఆయకట్టు వరకు కూడా వివిధ పంటల కోసం నీళ్లు అందించి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌రాజ్ ఠాకూర్ అన్నారు. వరి కోతలు మొదలు అయ్యాయి. ఐకేపీ, పీపీసీ, కేంద్రాల్లో వడ్లు కొనుగోలు సైతం ప్రారంభం అయ్యాయి. అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహలు కుమ్మక్కయి తాలు, తరుగు పేరిట రైతులను ఇబ్బంది చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే తెలియజేస్తున్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలి.. రైతు కన్నీరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తే ఎవ్వరిని వదిలిపెట్టేది లేదు..వాళ్ళను జైళ్లకు పంపడం జరుగుతుంది. కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏదైనా రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచనలు చేయడం జరిగింది.

## కొండాపూర్ లో నాగెల్లి దేవానంద్ సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కొండాపూర్ గ్రామంలో, సామాజిక సేవ కార్యకర్త నాగలి దేవయ్య ఆధ్వర్యంలో 50, వేల విలువ గల సీసీ కెమెరాలను గ్రామ ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా నాగెల్లి దేవయ్య మాట్లాడుతూ, కొండాపూర్ గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా దాదాపు లక్ష పైన ఖర్చుపెట్టి భావితవ్వించి, బావి నుండి గ్రామానికి లిఫ్ట్ ద్వారా మంచి నీరు అందించడం జరిగింది, ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదులు నిర్మించడం జరిగింది, సాయిబాబా దేవాలయానికి ఆర్థిక సహాయం, రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ఆర్థిక సహాయం, అందించారు గ్రామానికి ఎంత చేసిన తక్కువనే నా వంతు నేను పుట్టిన గ్రామానికి ఎంతో సేవ చేయాలని ఒక సంకల్పంతో గ్రామానికి ఖర్చు పెట్టడం జరిగిందని అన్నారు, నిరుపేదలకు ఆర్థిక సాయం అందించిన జరిగింది, గ్రామస్తులు నాగెల్లి దేవయ్య చేసినటువంటి సేవలను గుర్తుచేసి ఘనంగా శాల తో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచి లక్ష్మణ్ ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ దేవ్ రెడ్డి, మంద బాల్రెడ్డి, వెంకన్న మోహన్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలు ప్రజలకు చెప్పాలి



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ వు ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యకర్తల సమావేశం నిర్వహించారు కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న , మాట్లాడుతూ ,ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు, ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉంది అన్నారు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు,మండల, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ గారి చేసిన అభివృద్ధి మరియు పథకాలను ప్రజలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశా నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న అన్నారు ఈ కార్యక్రమంలో , కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, ఏనుగు విజయ రామారావు పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, బత్తుల అంజయ్య, చెవుల మల్లేష్ యాదవ్ యాది మల్లేష్ యాదవ్, నల్ల నరసయ్య, ఎండి సర్వర్, మండల కో ఆప్షన్ సభ్యులు సాదుల్ పప్పా, ఎండి నవాజ్, శీలం స్వామి, గూడూరు భరత్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో శుభోదయ మండల సమైక్య ఆధ్వర్యంలో స్వీప్ ఆద్వర్యంలో , ఓటు హక్కు వినియోగం పై అవగాహన సదస్సు కల్పించిన ఏపిఎం దేవరాజు ,రానున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు స్వీప్ ఆద్వర్యంలో, నిర్వహించారు.స్వీప్ ఆద్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల శుభోదయం కేంద్రంలో,మంగళవారం నిర్వహించారు. సమాఖ్య బాధ్యులు 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత. అనంతరం అందరూ కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వీప్ , ఏపీఎం, మహిళా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండి నవాజ్ జన్మదినం వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మైనార్టీ నాయకుడు ఎండి నవాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి రోగులకు పనులు మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఎండి నవాజ్ మాట్లాడుతూ , పేద పిల్లలకి ఆహారం అంద చేసి తన ఉదార స్వభావము చాటుకు న్నాడు. ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతూ మాజీ మంత్రి,బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు స్ఫూర్తి తో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా తన వంతుగా తగం ఫౌండేషన్ సహకారంతో ఒక్క పూట ఆహారం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. పిల్లలు నవాజ్ ఆయురారోగ్యాలతో జీవించాలని పిల్లలు కోరుకున్నారు.హంగు ఆర్భాటాలకు పోకుండా పేద పిల్లల కు ఆహారం అందచిన నవాజ్ కు నెట్టింట్లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి అనంతరంముస్తాబాద్ మండల కేంద్రం లో నవాజ్ జన్మదినం సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీ ఆర్ ఎస్,పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి ,యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు నల్ల నర్సయ్య ,గుండవేని సతీష్ ,పల్లె సత్యం గౌడ్, కంచం నర్సింలు,సోషల్ మీడియా వారియర్ నాని,బీ ఆర్ ఎస్వీ యూత్ ప్రశాంత్ గుణశేఖర్,భాను నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి వి దొంగ మాటలు దొంగ దీక్షలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాది మంది రైతులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గులు ఈ బీజేపీ నాయకులు వీళ్ల దీక్షలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని ఫైర్ అయ్యారు, మొన్న కురిసిన వడగండ్ల వానకు కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాని అసమర్థ కిషన్ రెడ్డి ఈరోజు రైతుల పట్ల కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదమన్నారు, గతంలో వడ్ల కొనుగోలులో ఈ బీఆర్ఎస్ బిజెపి దొంగ నాటకాలు ఆడి వడ్ల కొనుగోలులో జాప్యం చేసి రైతులను అరి గోస పెట్టిన సంగతి తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదు అన్నారు ఇప్పటికే 2.69 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసి తీరుతం అన్నారు రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తున్న కూడా ప్రభుత్వం పై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారు ప్రజలు విగ్నులు అన్ని గమనిస్తున్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మిమ్మల్ని బొంద పెడుతారు అన్నారు. ఎలక్షన్స్ ఉన్నాయి అని చెప్పి దొంగ దీక్షలు దొంగ నాటకాలు మానుకొని ఎలక్షన్ కలెక్షన్ లాగా కాకుండా తెలంగాణ కు ఉపయోగపడే పనులు చేయండి అని హితవు పలికారు,ఈ కార్యక్రమంలో, జడ్పిటిసి గుండం నరసయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి పాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి, ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్, రంజాన్ నరేష్ ,నామాపూర్ వెంకట్రావుపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను, కస్తూరి రాజి రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, వెల్ముల రాం రెడ్డి ,గూడ లక్ష్మా రెడ్డి ,మామిండ్ల ఆంజనేయులు, పొతారం, నవీన్ గౌడ్ ,శివ గౌడ్ ,కొట్టూరి నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఓవర్ లోడ్ ఇసుక లారీ చూపిస్తే రాజీనామా చేస్తా

### లేకుంటే నువ్వు క్షమాపణలు చెప్తావా
### జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు సవాల్ విసిరిన
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** ఒక్కో లారీలో 100 టన్నులకు పైగా ఇసుక రవాణా అని అంటున్న పుట్ట మధు సూటిగా సవాల్ విసురుతున్న మంథని పెట్రోల్ పంపు వద్దనైనా సరే కమాన్పూర్ ఎక్స్ రోడ్ వద్ద నైనా సరే ఏ ఒక్క లారీ లోనైనా వంద టన్నులకు పైగా ఇసుకను చూపిస్తావా..?.. చూపిస్తే తన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల పాలనలో మంథని నలుదిక్కుల కలెక్షన్. .కరప్షన్..కమిషన్ చేసిన ఘనత నీదే అని ఆరోపించారు. ప్రతిసారి తనపై హత్యాయత్నం అని మాట్లాడుతున్నావు కదా పుట్ట మధు.. నీలాగా రౌడీయిజాలు, గుండాయిజాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. సంక్షేమం అభివృద్ధి మాత్రమే దుద్దిల్ల సోదరుల లక్ష్యం అని, ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాల దృశ్య స్థానిక అవసరాలకు ఇసుకను ఫ్రీగా సప్లై చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నీ లారీల సంగతి చూస్తాం.. కాంగ్రెస్ పార్టీకి, దుద్దిల్ల సోదరులకు క్షమాపణ చెప్పాలని పుట్ట మధును డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు గాండ్ల మోహన్, రంగు సత్యనారాయణ, ఆడెపు రమేష్ , మండల అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, ఎంపిటిసి శవా శంకరయ్య, జిల్లా కార్యదర్శి బొంపల్లి రాజన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం శ్రీనివాస్, ఇరుగురాల శేఖర్, గడ్డం శ్రీనివాస్, యాదగిరి రాజన్న, భూసా తిరుపతి, మాజీ సర్పంచ్ దాసరి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న పుట్ట మధు

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఇసుక రీచ్లకు పర్మిషన్

## మంథని నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా మధు కనుసన్నల్లోనే జరిగింది



**ముత్తారం (జనంసాక్షి)** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కొల్పోవడంతో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మతిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు గొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, మంథని, ముత్తారం మండలాలతో పాటు నియోజకవర్గంలోని మానేరు ప్రవహిత ప్రాంతాల్లో చెక్ డ్యాముల పేర తో ఇసుక రీచ్లకు పర్మిషన్లు ఇచ్చింది ఆనాటి ప్రభుత్వమేనని అన్నారు.మంథని నియోజకవర్గంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా జరిగిందని ఆరోపించారు. అధిక లోడ్లతో ఇసుక అక్రమంగా రవాణా జరపడం కారణంగా కొన్ని 100 కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు గత ప్రభుత్వ హయాంలోనే పూర్తిగా గుంతలమయంగా మారాయని అన్నారు.ఆనాటి ప్రభుత్వంలో అధిక లోడ్లతో ఇసుక లారీల రోడ్డు క్రమంలో 2022 సంవత్సరంలో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు గురవుతున్న ఆ నాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్రంలో అధికారం కోల్పోయినక రోడ్లు గుంతలుగా మారుతున్నాయని పుట్ట మధుకర్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అధిక లోడ్లతో అక్రమ రవాణాకు పాల్పడుతున్న దళారులకు అడ్డుకట్ట వేయడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ అధికారం అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ ఉనికి చాటుకోవడానికి ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకులు శ్రీను బాబులపై జడ్పీ చైర్మన్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, నాయకులు రాపల్లి రామన్న, లక్కం ప్రభాకర్, ఆ కోజు అశోక్ చారి,చెల్కల కిషన్, ఓదెలు యాదవ్, చల్ల సది, తాడవేణి శంకర్, సంపత్,మినుగు రాజు,తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నేడు శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం

## అంగరంగ వైభవంగా పూర్తి చేసిన ఏర్పాట్లు



**మంథని, (జనం సాక్షి)** : చైత్ర శుద్ధ నవమి బుధ వారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. ఉదయం 9 గంటల 25 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున మంథని పట్టణంలోని గోదావరి నది తీరమున గల శ్రీ సీతారామచంద్ర ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు అన్ని ఏ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు గట్టు రాము తెలిపారు. అలాగే మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ కళ్యాణ మహోత్సవం జరగనుంది. అదేవిధంగా మంథని మండలంలోని కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్, సూరయ్య పల్లె తదితరు అన్ని దేవాలయాల్లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# బిజెపి నాయకుల ఇంటింట ప్రచారం



**శంకరపట్నం, ఏప్రిల్ 16(జనం సాక్షి):** మండలంలోని మొలంగూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచార నిర్వహించినట్లు బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్ మంగళవారం తెలిపారు. ఈ సురేందర్భంగా నరేందర్ మాట్లాడారు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ కుమార్ ను పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి వెళ్లి పార్టీ ఆదేశం మేరకు మొలంగూర్ గుడాటి పల్లె, నల్ల వెంకయ్య పల్లె గ్రామంలో 117 బూత్ స్థాయి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డోర్ టు డోర్ స్టిక్కర్ అంటించి, కరపత్రాలు పంపిణీ చేసి కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలో ప్రధానమంత్రిగా మోడీ ని ఎన్నుకునేందుకు కమలం పువ్వు గుర్తుకు ఓటు గెలిపించాలని ఓటర్లను కోరినట్లు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెబర్ దండు కొమురయ్య, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బోడ తిరుపతిరెడ్డి, అధ్యక్షులు బూతు అధ్యక్షులు సంజీవరెడ్డి , బూతు సభ్యులు పొద్దుటూరి భాస్కర్ రెడ్డి ,పొద్దుటూరు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి
## మల్లప్ప పటేల్




**బిచ్కుంద కొడప్గల్ ఏప్రిల్ (జనంసాక్షి)**కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ నాయకుడు మల్లప్ప పటేల్ అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అప్పట్లో ఎంపీ ఉండి సోనియా గాంధీని ఒప్పించి రాష్ట్రం ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపిటిసి మొగుల గౌడ్, కాంగ్రెస్ నాయకులు మచేందర్ పటేల్, బుగుడాల హన్మాండ్లు, ఖాజమై_ను, సీరాజ్, సమద్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 15 (జనంసాక్షి)** : పట్టణములోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆదివారం రాత్రి జరిగిన సమ్మేళనంలో ముందుగా చదువులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆనంతరం ఉద్యోగరీత్యా ఎక్కడడేక్కడ ఉన్న వారందరు ఒకేచోట చేరి వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరు ఒకరినొకరిని పలకరిస్తూ ఎక్కడెక్కడ పని చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టంగుటూరి రాజయ్య, మారం కొమురయ్య, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మహేందర్, సతీష్, నాగరాజు, ప్రశాంత్, రమేష్, శంకర్, ప్రీతి, స్వప్న, స్వరూప, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన కళ్ళు సజీవం మరో ఇద్దరికి వెలుగులు

## గుండెపోటుతో టిఫిన్ సెంటర్ యజమాని వీరయ్య మృతి

## దుఃఖంలో కూడా మృతుని నేత్రాలను దానం చేసిన ఆదర్శ కుటుంబం

## అవగాహన కల్పించిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్

## నేత్రాలను సేకరించిన ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్

## అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** ఆయన మరణించినా.. నేత్రాలు మాత్రం సజీవంగానే ఈ లోకాన్ని చూస్తున్నాయి. దుఃఖంలో కూడా కుటుంబ సభ్యులు. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతుని నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. కేకేనగర్ వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మేర్గు వీరయ్య (63) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాలనీలోనే చాలా కాలంగా హెూటల్ నిర్వహిస్తున్న వీరయ్య అందరికీ సూపరిచితుడు. అకాల మరణం చెందిన వీరయ్య నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని మృతుని సోదరుని కుమారుడు, గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మేర్గు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. నేత్రదానం చేయడానికి సహకరించిన కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, అనంత రాములు, కవిత, రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి రాజమౌళి, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, రఘుపతి గౌడ్, శారదా, రామన్న తదితరులు అభినందించారు. ఆనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన జనగామ శ్రీనివాస్ గల్ఫ్ కార్మిక సంఘాల నాయకుడు



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 ( జనం సాక్షి)** రైతు బీమా తరహాలో గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపికబురు చెప్పారు. ప్రమాద బీమా కింద రూ. 5 లక్షలు అందిస్తామని తెలిపారు. హైదరాబాద్లోని తాజ్ డెక్కన్ హెూటల్లో గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్న గల్ఫ్ కార్మిక సంఘాల నాయకుడు జనగామ శ్రీనివాస్ తెలిపారు, ఆయన మాట్లాడారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. బాధితుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని, గల్ఫ్ ఓవర్సీస్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసీ ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమిస్తామన్నారు. దీనికి సంబంధించి జూన్ లేదా జులైలో విధివిధానాలతో డాక్యుమెంట్ రీలీజ్ చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్తాబాద్ మండలం నుడి తోట ధర్మేందర్ జనగామ శ్రీనివాస్ పాల్గొన్నారు

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కరపత్రం విడుదల



**మల్లాపూర్ ఏప్రిల్16: (జనంసాక్షి)**మల్లాపూర్ మండలంలోని వాల్గొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ సీతారామ చంద్రుల వారి కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఆలయ చైర్మన్ కమిటీ సంబారి శంకర్ ఆధ్వర్యంలో మంగళ ఆహ్వాన కరపత్రాన్ని విడుదల చేశారు సోమవారం నుండి 17వ తేదీ బుధవారం వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 17వ తేదీ బుధవారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంబారి శంకర్ నాయకులుముద్దంసత్యనారాయణ గౌడ్ మురపు గంగరాజం, ఆటో సంఘం యూనియన్ అధ్యక్షుడు శివరాత్రి నరసయ్య, యువసేన అధ్యక్షుడు బోదాస్ మహేష్, నాయకులు సార్కు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోచేరిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 15 ( జనం సాక్షి):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితేల ప్రణవ్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులోని తన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ . ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి నరేష్ మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నాకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు కు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,కరీంనగర్ డిసిసి అధ్యక్షులుకు, హుజురాబాద్ నియోజకవర్గం వొడితేల ప్రణవ్ కు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవికి, పత్తి కృష్ణా రెడ్డికి ,గూడెపు సారంగపాణి కి ,దేశిని కోటికి మొలుగురి సదయ్యకు, గడ్డం దీక్షిత్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు .

## కళాశాల విద్యాశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ స్టేట్ బాడీ ఎలక్షన్స్ హైదరాబాద్ లోని నాంపల్లి లోని కార్యాలయంలో జరిగి నట్లు అగ్రహారం డిగ్రీ కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఆర్. రామ్ కిషన్, మహిళా అధ్యక్షురాలిగా జెవిఎస్ లక్ష్మీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జనగామ ఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న మహ్మద్ సులేమాన్ అహ్మద్ ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా నవీన్, మాధవి, కోశాధికారిగా సిహెచ్ అరవింద్, సంయుక్త కార్యదర్శులుగా నాగ శ్రీనివాస్, అనిత కార్యవర్గ సభ్యులుగా జగన్ మోహన్ రావ్, స్వరూపా రాణి, అగ్రహారం కళాశాల ఏఓ అంజద్ అలీలు ఎన్నికయ్యారన్నారు.

## నియమావళికి లోబడి అంబేద్కర్ జయంతిని నిర్వహించాం




**ఆర్మూర్, ఏప్రిల్ 16( జనం సాక్షి):**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి అంబేద్కర్ జయంతిని నిర్వహించామని ఆరూమ్ర్ మండల గోవింద్ పెట్ గ్రామ కార్యదర్శి సుకన్య వివరణ ఇచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి జయంతిని చేసినట్లు చెప్పారు.గ్రామపంచాయతీ తరపున అంబేద్కర్ విగ్రహం చుట్టూ అలంకరణ చేయాలని పై అధికారుల నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఆమె తెలిపారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

**ముత్తారం (జనంసాక్షి )**గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మంగళవారం రోజున ముత్తారం మండలం ఓడేడ్ గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులతో పాటు నర్సరీ,సిగ్రీగెషన్ షెడ్, స్మశాన వాటికలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డి పి ఓ మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరుగుతున్న సందర్భంలో వచ్చే రెండు నెలలు కీలకం ఉంటాయని స్థానిక అదికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నీటి సమస్యలు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామంలో త్రాగు నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు వహించాలని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని చేర్చే విధంగా అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి పైపు లైన్ మరవత్తులు రేపటి నీరు సరఫరా చేయాలని అంతేకాకుండా గ్రామంలో ఉన్న చేతి పంపులకు అవసరం అయిన మరమత్తులు చేపట్టి నీటిని అందించాలన్నారు. హరితహరం నర్సరీల్లో మొక్కలు వాడి పోకుండ



నీళ్లను పట్టాలని గ్రామంలో పరిసరాల పరిశు భ్రత కోసం పారిశుద్ధ్య కార్యక్రమాలను వెంట వెంటనేనిర్వహించాలని .గ్రామంలో నీటిని వృదా చేయకుండా ప్రజలకు తాగు నీటి అవసరాల అనుగుణంగా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, తోపాటు పాల్గొన్నారు

# మతి తప్పినట్లు మాట్లాడుతున్న పుట్ట మధు




మంథని, (జనంసాక్షి) : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మతిభ్రమించి మాట్లాడుతున్నట్టుగా కనబడుతున్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీ పాలనలో ఇసుక మాఫియా నడిపిన చరిత్ర నీదని, ఇసుక లారీల ఇష్టరాజ్యాంగ నడిపించి ప్రజలకు హాని కలుగజేసి, ఎన్నో ఆక్సిడెంట్లకు గురైన అనేక మంది నిరుపేదలు ఉన్నారన్నారు. 2017లో నిజాయితీపరుడైన కాటారం సి.ఐ.శంకర్ రెడ్డి అనే ఒకే రోజు పదుల సంఖ్యలో లారీలను ఆపితే అన్ని దొంగ లారీలు దొంగ రసీదులు అని తెలిపిన తర్వాత కేసులు నమోదు చేస్తే అట్టి నిజాయితీ పరుడైన సిఐ శంకర్ రెడ్డి ని ట్రాన్స్ఫర్ చేపించిన ఘనత నీది అన్నారు. మంథనిలో పదేళ్ళ మాఫియా నడిపించి.. దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది పుట్ట మధు తీరు అని విమర్శించారు. మా ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతుంది మా ప్రభుత్వం వచ్చేసరికి అన్ని క్వారీలు బంద్ అయి రెండు క్వారీలు మాత్రమే నడుస్తున్నవి అవి కూడా ఓవర్ లోడ్ లేకుండా టిఎస్ఎండిసి పరిధిలో మాత్రమే నడుస్తున్నాయని మీరు నిజ నిర్ధారణ చేసి మాట్లాడాలని హితవు పలికారు. ఒక సంవత్సరం కింద రోడ్డు వేశారు.. ఆ రోడ్డు కూడా నాణ్యత లేకుండా కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్ దగ్గర కోట్లాది డబ్బులు దండుకున్న కారణంగా అతడు నాణ్యత లేని రోడ్లు వేస్తే ఇప్పుడు డ్యామేజ్ అయినవని అని ఆరోపించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పెండ్రి రమాదేవి – సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వి. కె.రవి,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'



**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 16 (జనం సాక్షి):** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం గ్రామంలో మంగళవారం డిఎస్పి కి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని, యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 40 ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవెళ్ళవచ్చున్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహానాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతామన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు నిర్వహిస్తామని . ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ మారుతి ,పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.